హామీలు విస్మరించి కక్షసాధింపు : సజ్జల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రత్యర్థులపై కక్ష సాధింపుతో టిడిపి కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తోందని వైసిపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. వివిధ కేసుల్లో నిందితుడుగా ఉన్న మాజీ ఎంపి నందిగం సురేష్ ఇటీవల అరెస్టు అయి గుంటూరు జైలులో ఉన్నారు. సురేష్‌తో మంగళవారం సజ్జల ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ ఎంపి సురేష్‌పై పోలీసులు అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. జైలులో మాజీ ఎంపికి కనీసం నీళ్ల బాటిల్‌ను కూడా అనుమతి ఇవ్వడం లేదన్నారు. 'మీ కంటే బలంగా కొట్టగలిగే శక్తి వైసిపికి ఉంది' అని అన్నారు. చంద్రబాబు వ్యవహారం చూస్తుంటే ఎలా వేధించాలనేది తమకు నేర్పిస్తున్నట్లుగా ఉందని పేర్కొన్నారు. తాము అలాగే తప్పుడు కేసులు పెట్టి ఉంటే 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే చంద్రబాబు జైలుకు వెళ్లి ఉండేవారని పేర్కొన్నారు. ఒకే వ్యక్తిపై రాష్ట్ర వ్యాప్తంగా ఫిర్యాదులు ఇప్పించి అన్ని చోట్ల అరెస్టు చేయడం కొత్త ట్రెండ్‌ను టిడిపి కూటమి ప్రభుత్వం నేర్పిస్తోందన్నారు. భవిష్యత్తులో అధికారంలోకి వస్తే తాము ఎలా వ్యవహరించాలో రాసిపెట్టుకోమని తమకు సూచించినట్టుగా అర్థమవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు తన కుటుంబానికి, తన వర్గానికి సంపద పెంచుతున్నారని ఆరోపించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, వైసిపి నాయకులు నూరిఫాతిమా, డైమండ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి టికెట్లకు అనూహ్య స్పందన

ప్రజాశక్తి - తిరుమల

వైకుంఠ ఏకాదశి శ్రీవారి దర్శన టికెట్లకు ఆన్‌లైన్‌లో అనూహ్య స్పందన లభించింది. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనం రూ.300 టికెట్ల కోటా విడుదలైన 25 నిమిషాల వ్యవధిలోనే 1.40 లక్షల టికెట్లను యాత్రికులు బుక్ చేసుకున్నారు. జనవరి 10-19 వరకూ వైకుంఠ ద్వార దర్శనాన్ని టిటిడి కల్పించింది. 10, 11 తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజుల్లో 10 వేల చొప్పున, మిగిలిన ఎనిమిది రోజుల్లో రోజుకు 15 వేల టికెట్లను టిటిడి విడుదల చేసింది. టికెట్ల కోసం 14 లక్షల హిట్స్ వచ్చినట్లు టిటిడి పేర్కొంది.

పోరాటాలతోనే పార్టీ విస్తరణ

- మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి : వి శ్రీనివాసరావు
- ముగిసిన సిపిఎం అనంతపురం జిల్లా 14వ మహాసభ

మహాసభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

ప్రజా సమస్యలపై పోరాటాలు సాగిస్తూనే పార్టీ విస్తరణకు కృషి చేయాలని సిపిఎం నాయకులు, కార్యకర్తలకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. అనంతపురంలోని ఎస్ఎస్.ఫంక్షన్ హాలులో రెండు రోజులుగా జరిగిన సిపిఎం అనంతపురం జిల్లా మహాసభ మంగళవారం సాయంత్రం ముగిసింది. ఆఖరి రోజు మహాసభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పరిశీలకులుగా హాజరయ్యారు. రెండు రోజులుగా వివిధ అంశాలపై జరిగిన చర్చలను వారు నిశితంగా పరిశీలించారు. గడిచిన మూడేళ్లలో పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, విజయాలపై మహాసభలో చర్చ జరిగింది. అనంతరం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించారు. పలు అంశాలపై తీర్మానాలు చేశారు. రైతాంగ, సాగునీటి సమస్యలపైనా ప్రధాన దృష్టి సారించాలని ఈ మహాసభలో నిర్ణయించారు. రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిశానిర్దేశం చేశారు. మోడీ పాలనలో దేశంలో మతతత్వ ప్రమాదం మరింతగా ముంచుకొస్తోందన్నారు. ఇది మన రాష్ట్రంలోనూ విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మత, విభజన రాజకీయాలను తిప్పికొట్టి మతాలకతీతంగా విశాల ఐక్యతను తీసుకొచ్చే కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో చేపట్టాలని సూచించారు. స్థానిక సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. టిడిపి కూటమి నేతలు గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రూ అప్ పేరుతో విద్యుత్ భారాలను అధికంగా వేసిందని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలను పోరాటానికి సన్నద్ధం చేయాలని సూచించారు. వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గడిచిన మూడేళ్లలో జిల్లాలో సిపిఎం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, ప్రజాసంఘాలను ఏర్పాటు చేసుకుని వీటిని మరింత ముందుకెళ్లాల్సిన అవసరముందని అన్నారు. అనంతరం 26 మందితో సిపిఎం జిల్లా నూతన కమిటీ, తొమ్మిదిమందితో కార్యదర్శివర్గం ఎన్నికైంది.

సీనియర్లకు సన్మానం

మహాసభలో సిపిఎం సీనియర్ నాయకులను సన్మానించారు. పామిడికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డిని వి.శ్రీనివాసరావు, గార్లదిన్నెకు చెందిన నాగమ్మను వై.వెంకటేశ్వరరావు శాలువ కప్పి సన్మానించి వారు చేసిన ప్రజా పోరాటాలను కొనియాడారు.

ప్రతి కిలోమీటరుకు అండర్ పాస్

- రాజధానిలో రహదారులను పరిశీలించిన కేంద్ర మంత్రి పెమ్మసాని

బైపాస్ రహదారి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పెమ్మసాని చంద్ర శేఖర్, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి-తుళ్లూరు (గుంటూరు జిల్లా)

గత ప్రభుత్వ విధానాల వల్ల రాజధానికి అనుసంధానంగా ఉన్న విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డు నిర్మాణంలో మరింత జాప్యం జరిగే పరిస్థితులు ఏర్పడ్డాయని కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డు పనుల పురోగతిని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌తో కలిసి మంగళవారం తుళ్లూరు మండలం వెంకటపాలెం వద్ద ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...విజయవాడ బైపాస్ పనులకు సంబంధించి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధన ప్రకారం ప్రతి రెండు కిలోమీటర్లకు అండర్ పాస్ మార్గాలు వేయాల్సి ఉండగా, అమరావతి మహానగర నిర్మాణం జరుగుతున్నందున్న ప్రజా రవాణా సౌకర్యార్థం ప్రతి ఒక కిలోమీటర్‌కు ఒక అండర్‌పాస్ ఉండేలా 2014-19 మధ్యలో టిడిపి ప్రభుత్వం నేషనల్ హైవే నుంచి అనుమతులు పొందిందని చెప్పారు. అంతర్గత రహదారులకు కనెక్టివిటీ బాగుండే విధంగా, ప్రజా రవాణా సౌకర్యం కోసం ప్రతి కిలోమీటర్‌కు ఒక అండర్ పాస్ ఉండాలని టిడిపి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యాక్టిస్ ఫార్మాలో కార్మికునికి గాయం

- వరుస ప్రమాదాలతో భయాందోళనలు

ప్రజాశక్తి - పరవాడ (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలోని రాంకీ ఫార్మా సిటీలో రక్షిత్ ఫార్మా కంపెనీలో విషవాయువు లీకై ఇద్దరు కార్మికులు అస్వస్థతకు గురైన ఘటన మరువకముందే మంగళవారం మరో ప్రమాదం చోటుచేసుకుంది. యాక్టిస్ జనరిక్ ఫార్మాలో విధి నిర్వహణలో ఉన్న మణిశంకర్ (29) కంటిలో మెటల్ పడింది. దీంతో ఆయనను విశాఖ ఎల్‌వి ప్రసాద్ కంటి ఆస్పత్రికి తరలించారు. ఆగస్టు నుంచి ఫార్మాలో వరుసగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలతో కార్మికులు భయాందోళనకు గురవుతున్నారు. తాజా ఘటనలపై ఫార్మా సిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. ఫార్మా పరిశ్రమల్లో జరుగుతున్న వరుస ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలన్నారు. తాజా ప్రమాదాల వివరాలను ఆయన వెల్లడించారు. ఠాగూర్ లేబొరేటరీ, విజయ శ్రీ ఫార్మా, స్మైల్ ఎక్స్ ఫార్మా, ఆల్కలీ మెటల్ ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాలు చోటుచేసుకుని ఇటీవల కార్మికులు మృతిచెందారని, పలువురు గాయపడ్డారని తెలిపారు. యాజమాన్యాల నిర్లక్ష్యం వల్ల కార్మికుల ప్రాణాలు గాలిల్లో కలిసిపోతున్నాయన్నారు. ప్రమాదాలను అరికట్టడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గంటలోపు దర్శనంపై అధ్యయనం

- యాత్రికుల నుంచి ఫీడ్‌బ్యాకుకు ఏర్పాటు
- స్విమ్స్ జాతీయ హోదాకు సిఫార్సు
- టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడి

పాలకమండలి నిర్ణయాలను వెల్లడిస్తున్న టిటిడి బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

యాత్రికులకు గంటలోపు శ్రీవారి దర్శనం అయ్యేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ద్వారా అధ్యయనం చేస్తున్నామని టిటిడి బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు. యాత్రికుల నుంచి టిటిడి సేవలపై ఫీడ్‌బ్యాక్ మేనేజ్‌మెంట్ సిస్టం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో టిటిడి చైర్మన్ అధ్యక్షతన 68 అజెండాలపై సుదీర్ఘంగా చర్చించి, నిర్ణయాలు చేశారు. అనంతరం మీడియాతో చైర్మన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిటిడి ఆలయాలు, ఆస్తుల గ్లోబల్ ఎక్స్‌పాన్షన్‌కు అవసరమైన సూచనల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుకు ఆమోదముద్ర లభించిందన్నారు. దేశంలో వివిధ ప్రాంతాల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలను ఏర్పాటు చేసేందుకు కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పారు. స్విమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని తెలిపారు.

కాలినడకన వచ్చే యాత్రికులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉంచామన్నారు. తిరుమలలోని బిగ్, జనతా క్యాంటీన్ల నిర్వహణ, మరింత నాణ్యతగా ఆహార పదార్థాలు తయారు చేసేందుకు దేశంలోని ప్రముఖ సంస్థలకు క్యాంటీన్ల నిర్వహణ లైసెన్సుల జారీలో నూతన విధానం అమలుకు ఆమోదం పొందామని తెలిపారు. తిరుమల అన్నప్రసాద విభాగంలో మరింత నాణ్యతగా అన్నప్రసాదాలు అందించేందుకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన వివిధ విభాగాలలో 258 మంది సిబ్బందిని తీసుకునేందుకు ఆమోదం లభించిందని చెప్పారు. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తోన్న సంప్రదాయ పాఠశాలకు ఎస్‌వి విద్యాదాన ట్రస్టు నుంచి రూ.రెండు కోట్లు ఆర్థిక సాయం ఇవ్వనున్నామని చెప్పారు. శ్రీవారి దర్శనానికి విచ్చేసే యాత్రికుల ఆరోగ్యం దృష్ట్యా ఆహార పదార్థాలను తనిఖీ చేసేందుకు టిటిడిలో ఫుడ్ సెఫ్టీ విభాగం ఏర్పాటుతో పాటు అందుకు అనుగుణంగా సీనియర్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పోస్టును ఎస్ఎల్ఎస్ఎంపిసి కార్పొరేషన్ ద్వారా భర్తీ చేయనున్నామని తెలిపారు. శ్రీవారి దర్శనానికి సర్వదర్శనం క్యూలైన్లలో వేచి ఉండే యాత్రికుల సౌకర్యార్థం రూ.3.36 కోట్లతో ఆరు టాయిలెట్ బ్లాకులను నిర్మించనున్నామన్నారు. ఒంటిమిట్ట కోదండ రామాలయంలో విమాన గోపురానికి రూ.43 లక్షలతో బంగారు కలశం ఏర్పాటు చేయనున్నామని, ముంబయిలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థానిక సిడ్కో కేటాయించిన 3.60 ఎకరాల స్థలానికి నిర్ణయించిన రూ.20 కోట్లకు పైగా ఉన్న లీజు ధరను తగ్గించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్ పాల్గొన్నారు.

దీక్షల్లో కూర్చున్న ఉక్కు కార్మికులు

ఉక్కు కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం దారుణం

ప్రజాశక్తి - ఉక్కు నగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్ కార్మికులకు మూడు నెలలుగా పూర్తి జీతాలు చెల్లించకపోవడం దారుణమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు కెఎం శ్రీనివాస్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1412వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) కార్యకర్తలు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ కొద్ది నెలలుగా జీతాలు ఇవ్వకపోయినప్పటికీ కార్మికులు అకుంఠిత దీక్షతో స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాటలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. జీతాలు ఇవ్వకుంటే కార్మికులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. కార్మికులను అర్థాకలితో అలమటింపజేస్తున్న స్టీల్‌ప్లాంట్ యాజమాన్య వైఖరిని ఖండించారు. పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ, నాయకులు వి.రమణ, డిసిహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిని తగ్గించి కర్మాగారాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. దానికి వ్యతిరేకంగా సుదీర్ఘకాలంగా పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు ఉద్యమిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారిని ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తూ ప్రభుత్వం పలు చర్యలకు దిగుతోందన్నారు. ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగే వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఆగని రూపాయి పతనం

- డాలర్‌తో 85.20కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ పతనం కొనసాగుతోంది. మంగళవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 9 పైసలు క్షీణించి 85.20 కనిష్ట స్థాయికి దిగజారింది. ఇది రూపాయి చరిత్రలోనే అత్యంత పేలవ విలువ. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 85.10 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 85.21 కనిష్ట స్థాయిని తాకి.. తుదకు 85.20 స్థాయిలో ముగిసింది. దేశ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న అత్యంత బలహీనమైన గణంకాలు, స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, ఎగుమతుల పతనం, వాణిజ్య లోటు పెరగడం తదితర పరిణామాలు రూపాయి విలువను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. రూపాయి విలువ పడిపోవడంతో దిగుమతులు భారం కావడంతో పాటు విదేశీ అప్పులపై అధికంగా చెల్లింపులు చేయాల్సి వస్తుంది. ఇప్పటికే భారత ఆర్థిక వ్యవస్థలో ప్రమాదకర ఘంటికలు మోగుతోన్న వేళ.. రూపాయి పతనం మరిన్ని చిక్కులను తెచ్చిపెట్టనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

బజాజ్ ఫిన్‌సర్వ్ నుంచి ఇఎల్ఎస్ఎస్ టాక్స్ సేవర్ ఫండ్

న్యూఢిల్లీ : బజాజ్ ఫిన్‌సర్వ్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా బజాజ్ ఫిన్‌సర్వ్ ఇఎల్ఎస్ఎస్ టాక్స్ సేవర్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఈ ఒపెన్ ఎండెడ్ ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్‌లో సెక్షన్80సి కింద ఆదాయపు పన్ను ఆదాను పొందవచ్చని తెలిపింది. ఈ కొత్త ఫండ్ సబ్‌స్క్రిప్షన్ తెరిచామని.. జనవరి 22తో ముగియనుందని ఆ సంస్థ పేర్కొంది. దీంతో పన్ను ఆదా, సంపదను పోగు చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని పేర్కొంది.

వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్

ఇడుపులపాయలో క్రిస్మస్ ప్రార్థనలు

- వేడుకల్లో పాల్గొన్న మాజీ సిఎం

ప్రజాశక్తి - వేంపల్లె : వైఎస్ఆర్ జిల్లా ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తన బంధువులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా జిల్లాలో నాలుగు రోజుల పర్యటన కోసం మంగళవారం బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి ఆయన చేరుకున్నారు. తండ్రి సమాధి వద్ద నివాళులర్పించిన అనంతరం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న ఓపెన్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. విజయమ్మకు జగన్ ఎదురుపడడంతో అక్కున చేర్చుకొని ఆమె ఆశీర్వదించారు. ప్రార్థనలు అనంతరం విజయమ్మ, తన సతీమణి భారతి, బంధువులతో కలిసి జగన్ విందు భోజనం చేశారు. అనంతరం కడప వైసిపి నాయకులతో సమావేశమయ్యారు. ముందస్తు క్రిస్మస్ ప్రార్థనల్లో కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి, సుధీకర్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, నాయకులు మల్లికార్జునరెడ్డి, సతీష్‌రెడ్డితో పాటు వైఎస్ఆర్ బంధువులు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

సెబీ చీఫ్‌కు లోక్‌పాల్ నోటీసులు

న్యూఢిల్లీ : సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఇండియా (సెబీ) చైర్‌పర్సన్ మాధాబి పూరీ బుచ్‌ను అవినీతి నిరోధక దర్యాప్తు సంస్థ లోక్‌పాల్ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. మాధాబితో పాటు తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాతోపాటు ఫిర్యాదు దారులు హాజరు కావాలని స్పష్టం చేసింది. మాధాబి పరస్పర విరుద్ధ ప్రయోజనాలు, అక్రమాలకు పాల్పడుతున్నారన్న అమెరికా షార్ట్ షెల్లింగ్ కంపెనీ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణల నేపథ్యంలో లోక్ పాల్ విచారణకు ఆదేశించింది.

ADITYA BIRLA CAPITAL
రక్షిత పెట్టుబడి ఆర్థిక సలహా
ఆదిత్యా బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్- 362266
శాఖ చిరునామా : ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్, డో.నం.47-1-115, 2వ అంతస్తు, శంకర్ ప్లాజా, శంకర్ మఠం ఎదురు, శంకర్ మఠం రోడ్డు, విశాఖపట్నం-530016.

"అనుబంధం IV-A"
(రూల్ 8(6) నిబంధనను చూడండి)
స్థిరాస్తు అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) మరియు రూల్ 8(6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా 14.11.2024న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారని సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వడం జరిగింది. "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన 30 జనవరి, 2025న విక్రయించబడుతుంది. సెక్యూర్డ్ క్రెడిటార్ నుండి రికవరీ కొరకు ఉన్న రూ.2,63,35,439.74/- (రెండు కోట్ల అరవై మూడు లక్షల ముప్పై ఐదు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయల డెభై నాలుగు పైసలు మాత్రమే) 22.11.2024 నాటికి మరియు రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారుల పేర్లు శ్రీ ఆది లక్ష్మి ట్రేడర్స్, శ్రీమతి బాడిదబోయిన ఆదిలక్ష్మి, శ్రీ బాడిదబోయిన అప్పారావు, సెక్యూర్డ్ క్రెడిటార్ కు చెల్లించాల్సిన తేది నుండి తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు.
రిజర్వు ధర మరియు ధరావత్తు డిపాజిట్ మొత్తం క్రింది విధంగా ఉన్నాయి :

స్థిరాస్తుల వివరణ	రిజర్వు ధర	బయానా మొత్తం (10 శాతం)
ఆస్తుల బేరింగ్ మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ : **అంశం నం.1 :** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి మరియు సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయం, ద్వారకానగర్, మద్రిపాలెం గ్రామం యొక్క సర్వే నం.125/6,7 ద్వారా కవర్‌చేయబడిన కరస వద్ద ఉన్న సైట్ కొలిచే పరిధి 97 చ.గ.లు. లేదా 81.103 చ.మీ.లు. ఉన్న ప్లాట్ నం.41 తూర్పు భాగంతో కలిపి ఆర్‌సిసి ఇంటి (గ్రౌండ్ ఫ్లోర్‌తో ఫ్లింత్ ఏరియా 403 చ.అ.లు. బేరింగ్ డో.నం.58-9-68, మున్సిపల్ ఆస్తి ట్యాక్స్ మూల్యాంకనం నం.1086257865 (పాత మున్సిపల్ ఆస్తి ట్యాక్స్ మూల్యాంకనం నం.73999/391) మరియు విద్యుత్ కనెక్షన్ నం.1111281712 002424 మొత్తం ఆస్తి హద్దులు : తూర్పు : ఎస్.దేముదుకు చెందిన ప్లాట్ నం.40 లో ఇల్లు, దక్షిణం : 15 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : కలిపట్టపు మోహనరావుకు చెందిన ప్లాట్ నం.40లో ఇల్లు, ఉత్తరం : ప్లాట్ నం.31. కొలతలు : తూర్పు : 50'0 అ.లు. లేదా 15.24 మీ.లు., దక్షిణం : 17'6" అ.లు. లేదా 5.33 మీ.లు., పడమర : 50'0" అ.లు. 15.24 మీ.లు. ఉత్తరం : 17'6" అ.లు. లేదా 5.33 మీ.లు.	Rs. 1,00,27,217/-	Rs. 10,02,721.70/-
అంశం నం.2 : విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో కంచరపాలెం వార్డు యొక్క సర్వే నం.28/4సి భాగం ద్వారా కవర్‌చేయబడిన రెడ్డి కంచరపాలెం నేషనల్ హైవే దక్షిణం వైపు ఉన్న సైట్ కొలిచే పరిధి 120.3 చ.గ.లు. లేదా 100.586 చ.మీ.లు. తో కాంపౌండ్ గోడలతో 152 చ.అ.లు. మరియు మొత్తం ఆస్తి హద్దులు : (డో.నం.36-53-4 వద్ద) తూర్పు : వి.వెంకటరావుకు చెందిన భవనం బేరింగ్ డో.నం.36-53-4, దక్షిణం : సూర్యనారాయణకు చెందిన భవనం, పడమర : మక్కా ఆది లక్ష్మికి చెందిన భవనం బేరింగ్ డో.నం.36-53-5/5, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు. కొలతలు : తూర్పు : 58.00 అ.లు. లేదా 17.67 మీ.లు., దక్షిణం : 20.00 అ.లు. లేదా 6.09 మీ.లు., పడమర : 56.00 అ.లు. లేదా 17.06 మీ.లు., ఉత్తరం : 18.00 అ.లు. లేదా 5.48 మీ.లు.	Rs. 1,24,12,690/-	Rs. 12,41,269/-
మొత్తం	Rs.2,24,39,907/-	Rs. 22,43,990.70/-

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ అందించిన వెబ్‌సైట్ అనగా..
https://mortgagefinance.adityabirlacapital.com/ సర్ఫాసీ యాక్ట్ క్రింద వేలం కొరకు పేజీలు/వ్యక్తిగతం/ఆస్తులు. ఎఎస్‌పిఇఎక్స్ వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net లో కూడా.

తేది : 26.12.2024 — **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు**
ప్రదేశం : విశాఖపట్నం — **అధీకృత అధికారి**
లోన్ అకౌంట్ నం.: ABFVISTER00001002722 — **(9686701466/9677317779)**

IKF FINANCE
ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010. ఫోన్ నం: 0866-2474644.

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))
ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, రుణగ్రహీతలు/హామీదారులు **1) మెసర్స్ భారతి క్రెన్స్ & ఫోర్కిఫ్ట్స్ సప్లయర్స్, ప్రతినిధియైన దీని యజమానులు శ్రీమతి పోలవరపు భారతి, 2) శ్రీమతి పోలవరపు భారతి భర్త పి. సత్యనారాయణ, 3) శ్రీ పోలవరపు సత్యనారాయణ, తండ్రి అప్పారావు, 4) శ్రీమతి టుట్ట కుమారి, భర్త సత్యారావు కీ॥శే॥, మరియు 5) శ్రీ కూపర్ల విజయరాజ్ కుమార్ తండ్రి కె. రాజు** అనువారు ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి పొందిన రుణాల సదుపాయాలను అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్టచెందారు మరియు రుణాలు **నాన్-పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఎ)**గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి వారి గతంలో తెలిసిన చిరునామా పై నోటీసులు జారీచేయబడినవి, కాని అవి వారికి బట్వాడా కాకుండానే వెనుదిరిగినవి అట్టి పరిస్థితుల్లో ఈ బహిరంగ ప్రకటన రూపేనా వారికి తెలియజేయబడుచున్నది.

రుణగ్రహీతలు/ హామీదారులు: మెసర్స్ భారతి క్రెన్స్ & ఫోర్కిఫ్ట్స్ సప్లయర్స్ ప్రతినిధియైన దీని యజమానులు శ్రీమతి పోలవరపు భారతి, టీచర్స్ కాలనీ, డోర్ నం.9-118/8, నల్లా ఖ్వారి, పెందుర్తి, విశాఖపట్నం, ఆం.ప్ర-531173. **సహ-రుణగ్రహీతలు/హామీదారులు: 1) శ్రీమతి పోలవరపు భారతి, భర్త పి. సత్యనారాయణ,** డోర్ నం.11-53/1, బిసి కాలనీ, నల్లా ఖ్వారి, పెందుర్తి, విశాఖపట్నం, ఆం.ప్ర-531173. **2) పోలవరపు సత్యనారాయణ, తండ్రి అప్పారావు,** డోర్ నం.11-53/1, బిసి కాలనీ, నల్లా ఖ్వారి, పెందుర్తి, విశాఖపట్నం, ఆం.ప్ర-531173, **3) శ్రీమతి టుట్ట కుమారి, భర్త సత్యారావు కీ॥శే॥,** డోర్ నం.2-13-8, వార్డు నం.33, విజయరామరాజు పేట, అనకాపల్లి మండలం, విశాఖపట్నం, ఆం.ప్ర-531001, **4) శ్రీ కుపాల విజయ రాజ్ కుమార్ తండ్రి కె. రాజు,** ఇ.నం.10-62, బి.సి.కాలనీ, పెద్ద బొడ్డెపల్లి, విశాఖపట్నం, ఆం.ప్ర-531118.

నోటీసు తేది: 24.12.2024	ఎన్‌పిఎ తేది: 01.03.2024

బకాయి మొత్తాలు (20.12.2024 నాటికి): రూ.72,21,218/- (రూపాయలు డెబ్బై రెండు లక్షల ఇరువై ఒక వేల రెండు వందల పద్దెనిమిది మాత్రమే)

స్వాధీనంచేసుకొనబడు ఆస్తుల వివరాలు/సెక్యూర్డ్ అసెట్ చిరునామా:
విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో, పెందుర్తి సబ్-రిజిస్ట్రీ పరిధుల్లో పెందుర్తి గ్రామం యొక్క సర్వే నం.89/8, విస్తీర్ణం 235.55చ.గ.లు లేదా 196.94చ.మీ.ల సైటుతో డోర్ నం.9-188/8, అసెస్మెంట్ నం.1086497717, ఎలక్ట్రిసిటీ సర్వీస్ మీటర్ నం. 1164252250014591తో ఆర్‌సిసి బిల్డింగ్‌తో గల ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** చిన్నం నాయుడు ఆస్తి, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** హిల్ సైట్, **ఉత్తరం:** ఇతరుల ఇంటి సైటు.

నోటీసు మీకు అందే విధంగా చర్యలు తీసుకోబడుచ్చువి. పై రుణగ్రహీతలు మరియు/ లేదా వారి హామీదారులును ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకొనుట జరుగుతుంది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ప్రదేశం: విశాఖపట్నం, తేది: 24.12.2024 — **సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**

TATA
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ — **డిమాండ్ నోటీసు**
సంప్రదించాల్సిన చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి 400013. సంప్రదించల్సిన నం. (022) 66069383

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద.
ఏదైతే దిగువసంతకందారు అయిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి చట్టం క్రింద మరియు రూల్స్ యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికారాలను అధ్యయనం చేస్తూ రుణగ్రహేత(లు)/సహ-రుణగ్రహీతల(లు)/హామీదారు(లు) (ఒక్కరు లేదా "పత్రం రాసి ఇచ్చినవారిని పరిగణించే వారందరిని)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) జాబితా దిగువ ఇవ్వడమైనది, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం చెల్లించుటకు, సంబంధిత నోటీసు యొక్క తేది నుండి 60 రోజులలోగా, వివరాల ప్రకారం దిగువన ఇవ్వడమైనది. సదరు నోటీసుల కాపీలు రిజిష్టర్డ్ పోస్ట్ ఎ.డి. ద్వారా పంపించడం జరిగింది మరియు దిగువసంతకందారుడుతో అందుబాటులో ఉంటుంది మరియు సదరు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసుదు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు), కాబట్టి వారి కోరిక మేరకు, సాధారణ కార్యాలయ వేళలో దిగువ సంతకందారుడి నుండి సంబంధిత కాపీని పొందవచ్చు.
పైదానికి అనుసందానంగా, ఇక్కడ నోటీసు ఇవ్వడమేమనగా, మరొక సారి, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) లోను అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్‌లు/వ్రాతపూర్వాకాలు చదువుతూ, చెల్లింపులు మరియు/లేదా తెలుసుకున్న తేది నుండి దిగువ కాలమ్ (డి) లో పేర్కొన్న సంబంధిత తేది నుండి దిగువ వివరించిన వడ్డీతో కలుపుకొని సంబందిత పేర్లకు ఎదురుగా దిగువ గుర్తించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/లు తేది నుండి 60 రోజులలోగా **టిసిహెచ్‌ఎఫ్‌ఎల్**కు చెల్లించవలెను, ఒకవేళ, సదరు లోన్ అగ్రిమెంట్ మరియు ఇతర డాక్యుమెంట్లు రాసి ఇచ్చినవారు(లు) ద్వారా అమలు జరిగినట్లయితే. లోను తిరిగిచెల్లించుటకు బకాయిల కొరకు సెక్యూరిటీగా ఉంచబడింది, సదరు బాండ్ రాసి ఇచ్చినవారు(లు) చే టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు దిగువ సెక్యూర్డ్ ఆస్తు(లు) తాకట్టుపెట్టబడింది.

క్ర సం.	లోన్ అకౌంట్ నం.	ఆబ్లిగేటర్ (లు) / చట్టబద్ధ వారసు(లు) /చట్టబద్ధ ప్రతినిధు(లు) పేరు	దిగువ తేదీ ప్రకారం ఉన్న మొత్తం బకాయిలు (రూ)	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఎ తేది
1.	9219864	శ్రీ టిట్టి సుధీర్ (రుణగ్రహీత) శ్రీమతి టిట్టి లక్ష్మిశ్రీ (సహ రుణగ్రహీత)	19.12.2024 నాటికి రూ.6,53,097/- (ఆరు లక్షల యాభై మూడు వేల తొంభై లమూడు రూపాయలు మాత్రమే)	19.12.2024 & 08.12.2024
ఆస్తి షెడ్యూల్ : విశాఖపట్నం, కపులుప్పాడ గ్రామం యొక్క ఎస్.నం. 312/భాగం ద్వారా కవర్‌చేయబడిన ఉడా కపులౌపాడు గ్రూప్ హౌసింగ్ పథకంలో సెక్టార్-4 వద్ద శ్రీ టిట్టి లక్ష్మి శ్రీ పేరు మీద ఉన్న వైడ్ సెటిల్‌మెంట్ డీడ్ నం.3783/2013, 3వ అంతస్తు నిర్మించబడిన ఫ్లాట్ నం.ఎల్ఐజి-ఐఐ-332 ఉన్న ఫ్లింత్ ఏరియా 785 చ.అ.లు.తో కలిపి సైట్ అవిభక్త మరియు పేర్కొనబడని వాటా మొత్తం ఆ ముక్క కొలిచే పరిధి 17.54 చ.గ.లు.తో సైట్ కామన్ ఏరియా కొలత 5.04 చ.గ.లు. మరియు క్రింది విధమైన హద్దులు : **సరిహద్దులు : తూర్పు** : 40'-0 వెడల్పు రోడ్డు, **దక్షిణం** : బ్లాక్-డి, **పడమర** : బ్లాక్-బి, **ఉత్తరం** : కామన్ డ్రైవ్. **బ్లాక్-ఎ రెసిడెన్షియల్ ఫ్లాట్ నం.ఎల్ఐజి-ఐఐ-332 సరిహద్దులు : తూర్పు** : కామన్ ఓపెన్ స్పేస్, **దక్షిణం** : కామన్ ఓపెన్ స్పేస్, **పడమర** : కామన్ ఓపెన్ స్పేస్/ఫ్లాట్ నం.333, **ఉత్తరం** : కామన్ ఓపెన్ స్పేస్/ఫ్లాట్ నం.331.				
3.	TCHHL045600010 0077121 & TCHIN0456000100 077546	శ్రీ దబ్బీరు శ్రీనివాసరావు (రుణగ్రహీత), శ్రీమతి దబ్బీరు దివ్య (సహ రుణగ్రహీతలు)	17.12.2024 నాటికి రూ.17,17,858/- (పదిహేడు లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే)	17.12.2024 & 04.12.2024
ఆస్తి షెడ్యూల్ : విశాఖపట్నం, మధురవాడ గ్రామం వద్ద ఉన్న పట్టా సర్వే నం.15/1, భాగం ద్వారా కవర్‌చేయబడిన శ్రీమతి.దద్దీరు దివ్య మరియు శ్రీ.దబ్బీరు శ్రీనివాసరావు పేరు మీద ఉన్న వైడ్ సెటిల్‌మెంట్ డీడ్ నం.1063/2021 "సాయి గణపతి రెసిడెన్సీ" యొక్క రెండవ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2 ఆస్తి మొత్తం శీర్షిక ఫ్లింత్ ఏరియా కొలత 850 చ.అ.లు. తో అవిభక్త వాటా కొలత 37.5 చ.గ.లు. బయట 224 చ.గ.లు. మరియు క్రింది విధమైన **సరిహద్దులు : తూర్పు** : ఉమా మహేశ్వరరావు సైట్, **దక్షిణం** : 12 అ.లు. వెడల్పు రోడ్డు (ప్రతిపాదిత 30 అ.లు. వెడల్పు రోడ్డు), **పడమర** : కొల్లి ఆదెమ్మ సైట్, **ఉత్తరం** : చింతల గోవింద సైట్, కొలతలు : **తూర్పు వింగ్** : 61.18 అ.లు. లేదా 18.65 మీ.లు., **దక్షిణం వింగ్** : 33.00 అ.లు. లేదా 10.06 మీ.లు., **పడమర వింగ్** : 61.18 అ.లు. లేదా 18.65 మీ.లు., **ఉత్తరం వింగ్** : 33.00 అ.లు. లేదా 10.06 మీ.లు. రెండవ అంతస్తులో రెసిడెన్షియల్ ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2 **సరిహద్దులు : తూర్పు** : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **దక్షిణం** : ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-1, **పడమర** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **ఉత్తరం** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.				

*తదుపరి వడ్డీతో, అదనంగా వడ్డీ సంబంధిత డిమాండ్ నోటీసులో తెలిపిన మరింత ప్రత్యేకంగా వివరించిన రేటు వద్ద, అదనపు వ్యయాలు, ఖర్చులు, చార్జీలు వగైర చెల్లించవలసిన మరియు/లేదా తెలిసినమేర తేదివరకు అనుభవించినవి. ముందు చెప్పి టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించుటకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు) విఫలంచెందినట్లయితే, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ అస్సెట్(లు)/స్థిరాస్తు(లు) ఎదురుగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ తదుపరి చర్యలు సిద్ధమవుతుంది మరియు ఖర్చులు మరియు తదుపరి పర్యావసనాలకు బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) వర్తించే నియమాలకు మొత్తం బాధ్యత వహిస్తారు.
బాండ్ రాసి ఇచ్చినవారసు(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ వారి ముందస్తు అనుమతి లేకుండా ఏవిధంగాను అమ్ముట, విక్రయించుట లేదా ఇతర ఏ రకంగాను ముందు చెప్పిన సెక్యూర్డ్ అస్సెట్(లు)/స్థిరాస్తు(లు) బదిలీ చేయడం చట్టం క్రింద నిషేదించబడింది. చట్టం యొక్క నిబంధనలను లేదా దానిపై చేసిన నిబంధనలను ఉల్లంఘించే లేదా ప్రోత్సహించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం అందించిన విధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడతాయి.

ప్రదేశం : ముంబై — **సం/- అధీకృత అధికారి**
తేది : 25.12.2024 — **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు**

ఫారం A
బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రీజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్కరెగ్యులేషన్ 6 క్రింద)
యునైటెడ్ స్టీల్ బిల్డింగ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుటకు

	సంబంధిత వివరాలు	
1.	కార్పొరేట్ రుణగ్రహీత పేరు	యునైటెడ్ స్టీల్ బిల్డింగ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ రుణగ్రహీత యొక్క విలీనం తేది	29/07/2009
3.	కార్పొరేట్ రుణగ్రహీత అధికారం క్రింద విలీనం/ నమోదు చేయబడింది	ఆర్ఓసి చెన్నై
4.	కార్పొరేట్ రుణగ్రహీత యొక్క కార్పొరేట్ గుర్తింపు నంబర్/లిమిటెడ్ లయబిలిటీ గుర్తింపు నంబర్	U28111TN2009PTC072418
5.	కార్పొరేట్ రుణగ్రత యొక్కనమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏదైనా) చిరునామా	న్యూ నం.4, (ఓల్డ్ నం.9) ఫ్లాట్ నం.ఏ, బిగ్ స్ట్రీట్ కిల్‌పాక్ గార్డెన్ కాలనీ, కిల్‌పాక్ చెన్నై, తమిళనాడు - 600010
6.	కార్పొరేట్ రుణగ్రతకి సంబంధించి దివాలా ప్రారంభమైన తేది	18.12.2024 (21.12.2024న వెబ్‌సైట్‌లో ఆర్డర్ కాపీ అప్‌లోడ్ చేయబడింది)
7.	దివాలా తీర్మానం ప్రక్రియ మూసివేసే అంచనా తేది	16.06.2025
8.	వృత్తిసంబంధమైన తీర్మానం మధ్యంతరంగా వ్యవహరించే వృత్తిసంబంధమైన దివాలా పేరు మరియు నమోదు సంఖ్య	రమేల రంగసామి IBBI/IPA-002/IP-N00506/2017-2018/11700
9.	బోర్డ్‌తో నమోదుకాబడిన మధ్యంతర వృత్తిసంబంధమైన తీర్మానం చిరునామా మరియు ఇ-మెయిల్	ఏ6, ఆర్య హార్మోనీ అపార్ట్‌మెంట్, పోలీస్ కందసామి స్ట్రీట్, ఒలింపస్, రామనాథపురం, కోయంబత్తూరు, తమిళనాడు-641045 Emal: rum_jai@yahoo.com
10.	మధ్యంతర వృత్తిసంబంధమైన తీర్మానంతో ఉత్తర ప్రత్యుత్తరాలకు ఉపయోగించుటకు చిరునామా మరియు ఇ-మెయిల్	ఏఏపి హౌస్, 64, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఓఖ్లా ఫేజ్ 3, మోడీ మిల్ దగ్గర, న్యూఢిల్లీ-110020 Email: unitedsteelbuilding.ibc@gmail.com
11.	దావాలు దాఖలు చేయుటకు చివరి తేది	04.01.2025
12.	రుణదాతల తరగతులు, ఏవైనా, మధ్యంతర తీర్మానం వృత్తిసంబంధమైన వాటి ద్వారా తెలిసినవి, సెక్షన్ 21 యొక్క సబ్-సెక్షన్ (6ఎ) యొక్క క్లాజ్ (బి) క్రింద	వర్తించదు
13.	క్లాస్‌లో రుణదాతల అధీకృత ప్రతినిధిగా వ్యవహరించి దివాలా నిపుణులుగా గుర్తించిన పేర్లు (ప్రతి తరగతి కొరకు మూడు పేర్లు)	వర్తించదు
14.	(ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) అధీకృత ప్రతినిధులు వద్ద అందుబాటులో ఉండే వివరాలు:	వెబ్‌లింక్: https://ibbi.gov.in/home/downloads వర్తించదు

ప్రకటన ఇవ్వడమేమనగా **18.12.2024**న **"యునైటెడ్ స్టీల్ బిల్డింగ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్"** యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, చెన్నై డివిజన్ బెంచ్ కోర్టు ఆదేశించింది. (21.12.2024న వెబ్‌సైట్‌లో ఆర్డర్ కాపీ అప్‌లోడ్ చేయబడింది).
యునైటెడ్ స్టీల్ బిల్డింగ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయింలను **04.01.2025**న లేదా ముందుగా ఎంట్రీ నెం.10లో పేర్కొన్న చిరునామాతో ఇంటిరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.
ఫైనాన్షియల్ క్రెడిటర్లు రుజువులతో వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతర క్రెడిటర్లు రుజువులతోవారి క్లెయింలను నేరుగా, పోస్టుద్వారా లేదాఎలక్ట్రానిక్ విధానం ద్వారా దాఖలుచేయాలి.
తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి.

సం/-
రమేల రంగసామి
ఇంటిరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్
Reg. No.: IBBI/IPA-002/IP-N00506/2017-2018/11700
ఎఎఫ్ఎ 31.12.2025 వరకు చెల్లుబాటు
తేది: 24-12-2024
ప్రదేశం: చెన్నై